16 పేజీలుఅణా: | స్థాపితం 1930 | R. No. M. 3152

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
*A National Kisan Weekly.*

—సంపాదకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 11 | శుక్రవారము : నెల్లూరు : 20—12—40. | సంచిక 51

## ఈ వారంలో

1. నెల్లూరు ముచ్చట్లు-
2. యువక నాయకా! ఆ మెరీ!
3. డిసెంబరులో లాటరాష్ట్ర
4. సినిమా రంగం-
5. జమీందారీలలో-
6. యుద్ధపురాణం-
7. సత్యాగ్రహ వార్తలు-

# రంధ్రాన్వేషి:

[భారతదేశంలో ఒకచోటమాగి పురాణాలు వినడం పరధర్మమైపోయింది. చూడండి- నైమిశారణ్యంలో శౌనకాదులకు మరో మహర్షుడు బూతుపురాణాలనుగూడ (రాధికా సాంత్వనం) వదలకుండా చెప్పడంమొదలు సాక్షి ఉపన్యాసాలకు దీని వారసత్వపు హక్కు ఆసాలి. ఇక నెల్లూరులో విలాసస్థానమైపోయిన ట్రంకురోడ్డులో కలకలంమధ్య ఒకఅంగడి అరుగుమీద ఒక చిన్నసంఘం ప్రతిదినం గోష్టిసాగిస్తున్నది. అందు విమర్శకురాని ప్రపంచవిషయమే లేదు. విషయజ్ఞాన విశాల్యనిమగ్నతలలో మా పెద్దమెరికే! ఏది చెప్పినా ఆయనవాదంలో ఒక విలక్షణతే! మా గుంపువిని ఆనందించి ఇంటికిపోతే నేను అక్కడ విన్నది వ్రాసి పాఠకలోకానికి నివేదిస్తుంటా.]

★

రంధ్రాన్వేషి ఇట్లాఅన్నాడు:-

కట్టమంచి రామలింగారెడ్డిగారికి షష్టిపూర్తి ఉత్సవం జరిగింది- అంటే ఆయన యీ లౌక్య జగత్తు వైరాగ్యంలో కాలుంగడపాలని అర్థం. కాపులు శాగాపనిచేసిఎత్తుబడ్డ ఎద్దును పొలంలో అరుగడికి వదలివేస్తారు- షష్టిపూర్తి ఉత్సవలాంఛనంగూడ ఇట్టాటిదే అనుకొంటా! రెడ్డిగారు యీపనిచేస్తె ఇప్పటికి చేర్చిపెట్టికొనిన కీర్తి ప్రతిష్టలు నిలిచివుంటవి.

కానీ ఆరోగం లేదే యీ జాతకుడికి! స్వచ్ఛంద బలవద్జ్వాల వీర్యవంతమైన ఆంగ్లేయ భాషా పరిమ- గీతలో శిల్పించూచే శిక్షితవిమర్శనాజిత్తత- పండిపోయిన తెగుల తియ్యాల తీరు వీటిచే అలవరచుకొన్న ఖ్యాతిలో అంధులను వుప్పొంగజేసిందినిజమే! విమర్శలకు ఆంధ్రావనిలో ఏరువాకసాగించి సస్యశ్యామలంగా చేసినదానికి కృతజ్ఞతేకాని, ఆటుపోటులులేని ఆత్మశక్తి - నిశ్చలా దేశము - నిజ విశ్వాసపాలనాధీరతా లేకపోవడంచేత కట్టమంచిలో 'మంచి' పోయింది. రాజకీయాలలో పూసరిల్లి అయివారు. చర్చిహిల్ గూడ యిన్నిపర్యాయలుమారినా అందు ఆత్మవిశ్వాసం ఇక్కడ అవసరం కారణాతానున్నది మా ర్షులకు. వ్యక్తులకోసం సంస్థలమీదఎదాపి శాశ్వచెడినాడు. మెయిల్ పత్రికకు కాంగ్రెసునుతిట్టి వ్రాయడమే మనసిలకపు మురిపెంగాబోలు.

పారవాహం సాగిపోతున్నది - పక్కలు మెందు ఇదిగ వచ్చన్నవి.

★

అసలు ఆంధ్రా యూనివర్సిటీకి యీయన ఏమైనా చేసినాడా అని సందేహం! వీరి నిరాదరణ వల్లనే నాగపూరి లక్ష్మీనారాయణ భూరివిరాళం గద్దెతన్నుకొని పోయింది అని కిం వదంతి. వీరినిక్కులు ఆనాడు లేకుండబట్టే (రాధాకృష్ణ నాడు వైస్ ఛాన్సలర్) జయపూరివారిదానం వాల్తేరులో దిగింది అంటారు. ఏమైతే నేం యీ డాక్టరుగారికి రోగనిదానంగానీ మాత్ర యివ్వటం గాని, తెలియదనాలు.

★

- డాక్టర్ రెడ్డిగారు యీషష్టిపూర్తి వుత్సవాల సందర్భంలో చట్టీతో, ఫోటోలలో నిలబడినారు. పూర్వం అర్థశాస్త్రంలో డాక్టరు లక్ష్మీపతినితిట్టి మట్టలో మాటలో పడితే యిప్పుడు ఆంధ్ర దేశంకొనిన అరవకట్టుతో నిలిచి ధైర్యాన్ని చూపినారు. బ్రహ్మచారి కాబట్టి శాస్త్రం నిర్దేశించిన అడ్డకట్టును పాలిస్తున్నారె శ్రీవారు! వయస్సు పెరిగేకొంది శాస్త్ర అనుకరణ పెరుగుతుంది లేండి.

★

ఎప్పు- కాంగ్రెసు దుప్యూటి బలరామిరెడ్డి ట్రంకురోడ్డులో లేడీస్ సైకిల్ మీద స్వారిసాగించినాడు. ఆడవాళ్లకు మగవాళ్లకు అన్నిటా సమాన భాగం అనివాదించే కోటిలోవాడు కాబట్టి ఇది సరిపోతుందా?

★

ఆంధ్రపత్రిక నెల్లూరు విషయంలో ఎప్పుడూ అభూతకల్పనలనే చేస్తుంది. మొన్న "నెల్లూరులో ఫేమస్ ఫిరమ్సువారు ధర్మపత్నిని ప్రాస్యూన్ చేస్తున్నారు" అని ప్రకటించింది. నెల్లూరుకి వీరపుణ్యాన స్మృతియో వచ్చినదానికి సంతోషమేగాని, ధర్మపత్ని పూర్తిఅయి ఆరునెలలైందే! యుద్ధదినాలలో యిట్లాటి వార్తలే రాదేస్తవిలేండి.

★

# కొరడా దెబ్బలు

### దంటుఅవధాని

ఈయవధాని బెజవాడనుండి ఓరంగల్‌కు, తిరుపతికి, కుంభకోణముకు, కోదూరుకు, మద్రాసుకు పీఠాలు నెత్తినబెట్టుకొని పూరేగి నప్పుడంతా ఒక్కొక్క కుటుంబానికి సంబంధించిన చెడ్డలే ఉండేవి. ఇప్పుడో భారతజాతి కుటుంబానికంతా ఇతనివల్ల చెడ్డ ఆపాదిస్తున్నది. వీరు రచించిన "గాంధి గంధగళాంకుశం" అనే పాపభూయిష్టమైన శ్లోకాలుసంస్కృత భాషనే మలినపరచినవి. లోకోత్తరపురుషుడైన గాంధిగారిని ఈతుచ్ఛ కల్లుకు కొంటగాని యోగ్యతగల మహా బ్రాహ్మణుడా దూషించేది?

ఇదిగాక బహిరంగసభల్లోగూడ గాంధిగారిని కాంగ్రెసును దూషిస్తున్నాడని బెజవాడలో 10 తేది గణపతిరావు పాత్రుడిగారి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో అవధాని చర్యను నిరసిస్తూ తీర్మానించారు.

మరిన్ని, బెజవాడలో 15 తేది వేమవరపు రాతురామసుబ్బలు అధ్యక్షతక్రింద జరిగిన ఆంధ్రరాష్ట్ర హరిజన సేవాసంఘ సభలో అవధాని గ "కవికంఠోక్తి" పుస్తకంవల్ల కులతత్వ కక్షలు వచ్చుగాన దీనిని యీసంఘంవారు నిరసిస్తున్నారని తీర్మానించారు.

ఇదివరకు

"చదువో పద్దెమో బోధరో మరి
సభో పాఖ్యానమో గ్రంథమో
ఎదురెత్తో శపథంబో పాపానమో
యింకేదేని మార్గంబో నీ
పదముల్ గొల్వగ నమ్మిరయుంటి"

అని ఏడ్చిన దేశభక్తుడు యీనాడు గాంధిగారిని కాంగ్రెసును దూషిస్తూ గుడ్లగూబలాగ చీకట్లో గూర్చున్నాడంటే అతని దురదృష్టమనాలె. ఏనుగ దారినబోతుంటే ఎన్నోకుక్కలు మొరగవి. అంతలో జమ యీమొరుగులుగూడ-

నెల్లూరుకెవరన్నా ఒక అతిథి అభ్యాగతి వచ్చారంటే ఇంత ప్రసాదంపెట్టి ఆదరించే శివరామయ్యపంతులూ! ఈవేపచెట్టు కెందుకయ్యా అప్పుడప్పుడు తియ్యటిపాలులోపి పెంచుతుంటారు? ఈలాంటి విషపురుగులు పూరికే పోలేవు చివరన చెరయ్యా కాలో కుట్టిపోతవి సుమా!—

వీరికీనము విరువములు అనే మరో లోకాన్ని సూసం కేస్తుందే అధ్యాయముంది. అది ఇంకొకమాటు చూద్దాం

——

# నెల్లూరు సత్యాగ్రహాలు

ఓగుగంటి వెంకటసుబ్బయ్యగారికి సుస్తీలు లేచివున్నవి. కావున 19 తేదీ సత్యాగ్రహం చేయలేదు. జనవరి 4 కు- తర్వాత చేస్తారు.

★

వెన్నెలకంటి రాఘవయ్యగారు 23 వ తేది నుండి జనవరి 4 వరకూ సత్యాగ్రహం చేయవద్దని చెప్పించగా వీరు 22 తేదీ సాయంత్రం 6 గం|| లకు తిప్పరాజువారి సత్రంవద్ద సత్యాగ్రహం చేశారు.

---

జిల్లాజడ్జి మ్యాక్ దొరగారు గద్దెకట్టిన ప్రభుభక్తి పరాయణులు. ఇప్పుడు మనజిల్లాలో యుద్ధనిధికివారె ఆయువుపట్టు ఆనాల. వీరు రెడ్‌క్రాస్ విషయమై గాంధీజీకి ఒకజాబు వ్రాసినారని, దానికి ప్రత్యుత్తరం వచ్చిందని పుకారు: గాంధిగారు "రెడ్‌క్రాస్ అంటే ఒక మిత్రమండలివారికేనా? నేటి పశుబల ప్రదర్శనంలో గాయపడిన ఇరుపక్షాల వారికి ఏల పరిచర్యలు చేయరాదు! హిందూదేశంలో 1930 లాఠీ దెబ్బల గాయాలకు కట్టుగట్టను రెడ్‌క్రాస్ ఏల ప్రయత్నించలేదు" అని ఏమో వ్రాసినారట!

నిజంగా ఇదిగొప్ప సంగతే! జడ్జీగారు ఉత్తర ప్రత్యుత్తరాల ప్రకటిస్తే బాగుంటుందనుకొంటాం.

ఈవిషయంలో మరోకమాట గూడూరు డివిజన్లో వసూలయ్యే రెడ్‌క్రాస్ ఫండులోనుంచి నూటికి పదిహేనుపాళ్లు ఆడివిజన్లోనే ఖర్చుపెట్టాలని తీర్మానం చేయించారట. గూడూరు సబ్ కలెక్టరు గెలిటీ కొరగారు. అసలే స్వతంత్రులే కాదు వ్యాయంగూడా కొంత ఉన్నదని చెప్పవోవాలె. ఎక్కడోభక్తి పెరిగిన గెలిటీనున్నంత అభిమానం మన యింమూరు సాహెబునకు లేకపోయెనేయని కొందరు అండ్లలో దుఃఖిస్తున్నాం!

ఇప్పటికి శెలవు—

—హాలికుడు.

---

## వెలంపల్లి కన్నయ్య మర్డరు

స్టాబీడి ప్రొప్రయిటరు ముర్తుజా హుసేన్ సాహెబును అరెస్టుచేసి, నెల్లూరుజైల్లో 15 రోజులు రిమాండులోవుంచారు- సలాంసాహెబును వెతుకుతున్నారు. ఇంకా దొరకలేదు. ఇంకా, చార్జిషీటు పెట్టలేదు. ఇన్వెస్టిగేషను జరుగుచున్నది.

—రా. వి.

## లేబూరు సుబ్బరామిరెడ్డిగారి అరెస్టు



సుబ్బరామిరెడ్డిగారు సుస్వభావులు, కాంగ్రెసు గోత్రీయులు. బంగారానికి తావి అబ్బినట్లు లక్ష్మమ్మ ధర్మపత్నిగా లభ్యడం రెడ్డిగారి అదృష్టం.

16 తే॥ ఉదయాన్నే లక్ష్మమ్మగారు తన భర్తకు శుభాశీస్సులిచ్చి పంపింది. యింటినుండి 9 గంటలకే కావలి చేరినారు. మన నాగమూరు వీరరాఘవయ్య ఆతిథ్యమిచ్చాడు సుబ్బరామిరెడ్డికి, గడచిన కాంగ్రెసు బంధువర్గానికి.

ఉ॥ 11 గంటలకు కావలి మునసబుకోర్టు ఎదుట రెండుమూడు వేల ప్రజలుకూడారు. సిర్పి బందొబస్తు ఏర్పాటయింది. నాగమూరు, హనుమారెడ్డిగారలు రెండుముక్కలు చెప్పి ప్రజలను క్రమశిక్షణలో ఉంచారు.

11 గం॥లు అయింది. జయజయ ధ్వానముల మధ్య సుబ్బరామిరెడ్డిగారు సత్యాగ్రహం ప్రారంభించి యుద్ధవ్యతిరేక నినాదాలు ముమ్మారు జపించారు. వెంటనే సర్కిల్ యిన్‌స్పెక్టరు అరెస్టుచేసి బస్సులో కూర్చోబెట్టి డిప్టికలెక్టరు కచ్చేరికి తీసుకవచ్చారు.

11-30 కచ్చేరీ తెరాడు సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు. కేసు విచారణ ప్రారంభం:- సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్‌యిన్‌స్పెక్టరు యిద్దరూ సాక్ష్యం చెప్పారు యుద్ధవ్యతిరేక నినాదాలు ముమ్మారు చప్పించారని. డిఫెన్సుఆక్టుక్రింద నేరంమోపుతూ నిందితుడివా కావా? అని సుబ్బరామిరెడ్డిగారి నడిగారు. నిందితుడినే అన్నారు. నీ ఆరోగ్యాన్ని గూర్చి ప్రత్యేక యిబ్బందులేమన్నా ఉన్నవా అని రెడ్డిగారినడుగగా ఏమీ లేదన్నారు. (రక్తపుపోటున్నదని యితరులన్నారు. అది కోర్టువారికి వినరాలేదో వినిపించుకోలేదో?)

తర్వాత 6 మాసాలు కఠినశిక్ష రు 500 లు జుల్మానా, అది చెల్లించకపోతే మరి 4 నెలలు కఠినశిక్ష విధించారు. క్లాసు విషయం ప్రభుత్వం చేస్తుందని అన్నారు మేజిస్ట్రేటు. ఇంటర్ క్లాసులో తీసుకపొమ్మన్నారు పోలీసులు. సాయంత్రం గూడూరు ప్యాసింజరులో రెడ్డిగారిని తీసుకవెళ్ళారు.

వచ్చిన జనాన్నంతా కచ్చేరీ ఆవరణంలో కూడినా రానిస్తే బాగుండేది. డిప్టికలెక్టరుగారికి ప్రజాభిమానం తెలియదేమో? ఆ ప్రజలను గూర్చి కటువుగా మాట్లాడారు. గూడూరు సబ్‌కలెక్టరు చూడు! ఎంతమందినైనా రానిచ్చారు. "మాట నిలుస్తుంది ప్రాటగడుస్తుంది" అంతేలేండి!

—మా విలేఖరి.

## ఆత్మకూరు

గత 14 తేది నాయుడుపల్లె చెంచురామయ్య అధ్యక్షతక్రింద జరిగిన సభలో శ్రీ [illegible] సత్య నారాయణ [illegible] గారు గ్రామ [illegible] సమస్యలను గూర్చియు, [illegible] సమస్యలగూర్చి [illegible] ఉపన్యసించిరి. [illegible] ఏకగ్రీవంగా [illegible].

—ఈ. రామచంద్రారెడ్డి.

## బత్తెన పెరుమాళ్ల నాయుడుగారి శిక్ష

"కటువచన్నా నాల్కతీసి రామరా"—

అన్న మాట వీరిపట్ల సార్థకమైంది. ఎప్పుడూ ఎవరిని ఎవ్వరినీ కటువుగా మాట్లాడి ఎరాగం బాలేదు; ఎప్పుడూ ఎరుగరు వీరు బి. ఎ. చదివినవారు. అదృష్టపురుషుడు; ఎప్పుడూ అనుకోలేదు వీరు భారత శాసనసభ్యులౌతారనిగాని, రాజాధిరాజుల నోడించి మద్రాసు శాసనసభ్యుడౌతాడనిగాని. చివరకు జిల్లాకాంగ్రెసు అధ్యక్షుడు కావాలని ఎందరో వాలభిల్యులయారిది ముక్తి పైకెత్తి కృషిచేస్తున్నవారిని వదిలి వీరే కావాలని నిర్బంధంగా వరించింది అపీకం వీరిని. అన్నివదవులు రుచిచూచాడు అనుకోకుండానే. కుమారుడికి పెండ్లికూడా చేసి చివరి బాధ్యతా కూడా తీర్చుకున్నాడు. ఇహా వీరికి చివరదశలో వానప్రస్థాశ్రమమనే యీ జైలు జీవితంకూడా చవిచూచే భాగ్యమబ్బింది—

తే 16 ది రెడీగా కందుకూరు లోకల్ ఫండు సత్రం ఎదుట సత్యాగ్రహమనే జపమాలతిప్పి, యుద్ధవ్యతిరేక మంత్రాల జపించాడు. అరెస్టు. వెంటనే విచారణ 6 మాసాలు విధిస్తారు, 'బి' క్లాసు. సాయంత్రం గూడూరు ప్యాసింజరులో ఎక్కించారు. కావలిలో లేబూరు సుబ్బరామిరెడ్డిగారుకూడా కలుసుకున్నారు. ఈ రెండు మునలిసింహాలు వోగ్గా వేలూరు స్వర్గద్వారం వద్దకు వెళ్లి కవాటం తీయమన్నారు.

—మా విలేకరి.

## నె॥ జి॥ రైతువర్కరుల సమావేశం.

### వెంకటగిరితాలూకా సభ జరుపవలసినట్లు తీర్మానం.

14-12-40 తేది వెంకటగిరి విద్యార్థిసమాజం హాలులో జిల్లా రైతువర్కరుల సమావేశం జరిగింది. నాయుడుపేట, నెల్లూరు, నిండమూరు మున్నగు ప్రాంతాలనుండి పలువురు విచ్చేసిరి. వెంకటగిరి తాలూకానుండి నాలుగైదు వందలమంది రైతుప్రముఖులు విచ్చేసిరి. ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ కార్యదర్శి చేగిరెడ్డి బాలిరెడ్డిగారుకూడ విచ్చేసి ఎన్నో ముఖ్యవిషయములగూర్చి చర్చ జరిగినది. ముఖ్యముగా వెంకటగిరితాలూకా నేటి క్లిష్టపరిస్థితులగూర్చి ఆలోచించినమీదట 22-12-40 వెంకటగిరితాలూకా రైతుమహాసభ శ్రీ భారతీదేవిగారి అధ్యక్షతక్రింద జరుపవలసినదిగాను, తర్వాత వెంటనే సబ్‌కలెక్టరుగారివద్దకు రాయబారము వెడలవలసినదిగాను తీర్మానించింది.

—మా విలేకరి.

## నెల్లూరుజిల్లా రైతుసంఘ జనరల్‌బాడీ సమావేశము.

### 22-12-40 వెంకటగిరిలో.

నెల్లూరుజిల్లా రైతుసంఘ జనరల్ బాడీ (సాధారణ సభ్యులు) సమావేశము 22-12-40 తేది సాయంత్రం 6 గం॥ కు వెంకటగిరిలో విద్యార్థి సమాజహాలులో జరుగును. సభ్యులెల్లరు విచ్చేయ ప్రార్థన.

కార్యక్రమం:— (1) తాత్కాలిక కొత్తకార్యనిర్వాహకవర్గాన్ని ఎన్నుకొనుట. (2) ముందు కార్యక్రమం నిర్ణయించుట.

నె. జి. రైతు సంఘము నెల్లూరు. } డి. వి. రాఘవారెడ్డి. తాత్కాలికాధ్యక్షుడు.


# తెనాలిరామకృష్ణుడు

ధర్మచ్యుతిని సహించలేడు-
మతమిషచే బ్రాహ్మణులు
అధికార వ్యాజమున ప్రభువు
ప్రజలను పీడించుచున్న దినములలో
తెనాలి రామకృష్ణుడు భగవద్దూతవలె
అవతరించి ప్రజాహిత చర్య లెన్నో
చేశాడు—




బుక్కింగుకు రోహిణీపిక్చర్సు, ఆళ్వారుపేట, మదరాసు.

రానున్న రోహిణీవారి చిత్రం:
బాలనాగమ్మ (లేక) మాయలఫకీరు
విడుదల - ఫిబ్రవరి.


## వెంకటగిరి దౌష్టపాలనలో

### దేవులపల్లె పశువులు 70 దొడ్డికి కొట్టారు.

వెంకటగిరి దివాణం తిరుగా రైతులపైదాడి సాగిస్తున్నది. ననుకటి గాటికి భిన్నంగా శిలం పాటలు పాడని గ్రామాల పశువులు దొడ్డికికొట్ట మంటున్నది! 13 తేది మధ్యాహ్నం 70 పశువులు దేవులపల్లెవి దొడ్డికొట్టారు. రైతులంతా వచ్చి దివాణం వద్ద మొత్తుకుంటున్నారు. చిన్నపూవ కోసరం జేలుకంక చేయుచున్నారు ఉద్యోగులు. ఎల్లారా దేముడా నాబాధలు?

—రైతు.

అత్యుత్తమమైన
రంగూన్
వజ్రములకు
నవనాగరిక ఆభరణములకు, రజిత
గృహోపకరణములకు
నమ్మకమైన స్థలము
"శేట్. బాబులాల్ జవార్
మల్ అండు కో"
మీ విశ్వాసములకు పాత్రులైన
నగల వర్తకులు.
"జయలక్ష్మి విలాస్"
చిన్న బజారు, (BJN) నెల్లూరు.

ఎనామల్ కలరు వేయబడిన, బంగారు గాజులు, ఉంగరములు
వెండి పట్టి-గొల్సు రకములు
తయారు చేయించువారు
వివిధ డిజైనుల. వెండి పట్టె గొల్సు
రకములకు మొత్త విక్రయదారులు

## కొత్త జీవనం

యోగీశ్వరుడు బెనర్జి మీరాన్ తయారు చేసిన 'దివకర కవచము' వుపయోగించిన మీకు నవగ్రహ[illegible]లగును. వ్యాజ్యము, పరీక్ష[illegible]ను, విరోధుల్ని కూడా స్నే[illegible]వ్యాపారంలోను పుద్యోగములోను లాభం చేకూర్చును. దరిద్రము పోగొట్టును. కవచము వెల 1 రూపాయి. పోష్టు బిళ్లలు కూడా పంపవచ్చును.

పండిట్ వాసురావ్ & బెనర్జి,
16 జంగబహదూర్ వీధి.
మవుంట్ రోడ్డు, మద్రాసు.

## మాడరన్ ప్రింటింగ్ వర్క్సు
## వెంకటగిరి టవున్

1941 సం॥ కాంలెండర్లు అమ్మకము.

మావద్ద త్రివర్ణ చిత్రములుగల క్యాలెండర్లు, శాంతాఆప్టే, దేవికారాణి, సబితాదేవి, కాంచనమాల, మార్యకుమారి మున్నగు సినిమా తారల యొక్కయు, భారత నాయకుల యొక్కయు, నవీన చిత్రాలు, చారిత్రక, పౌరాణిక చిత్రాలు మాయొక్క ఆఫ్రమలతోసహా నవీన పద్ధతుల తో అచ్చువేసి సరసముగా విక్రయించబడును.

## రేడియో హౌస్

(కోమలవిలాస్ ఎదురుగ మిద్దె పైన)
ట్రంకురోడ్డు, నెల్లూరు.

గవర్నమెంటు సర్టిఫికేట్లుపొంది, అనుభవముగల రేడియో నిపుణులచే అన్నిరకముల రేడియోసెట్లు రిపేరు చేయబడును. క్రొత్త రేడియోలు, వాటిసామాన్లు, రేడియం బ్యాటరీలు కూడ సరసముగా దొరుకును.

## కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి, మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం
వి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) [illegible]గొట్టయిటూరు
జి. వి. రెడ్డి, గోపాలపురం [illegible] గో॥ జిల్లా.

# నెల్లూరుజిల్లా కోఆపరేటివ్ బ్యాంకి (లిమిటెడ్.,)

నెం. 2523

స్థాపితము — 1918. నెల్లూరు, బ్రాంచి: కావలి.

అధ్యక్షులు:

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు (జమీందారు)

సీజను డిపాజిట్లు రూ 1000-0-0 లు, అంతకు పైబడిన మొత్తము 6 మాసములు వాయిదాకు నూటికి సంవత్సరము 1-కి రూ 2-8-0 ల వడ్డీ చొప్పున హెడ్డాఫీసులోను, కావలి బ్రాంచిలోను తీసుకొనబడును.

వివరములకు బ్యాంకి సెక్రిటరీ నెల్లూరుకి గాని, లేక బ్రాంచి మేనేజరు కావలికి గాని వ్రాయవలెను—

నెల్లూరు
7—12—40

ఖం. కృష్ణారావు,
సెక్రిటరీ.



సుప్రసిద్ధములగు నూ 250 రకముల మందులను, [illegible]

## రు 5000 బహుమతి

## 24 గంటలలో మీరు యౌవనులు కావచ్చును

"గోల్డన్ పిల్సు" అత్యద్భుతమైన శాస్త్రపరిశోధన, దీనిని సేవింప మొదలు పెట్టిన 24 48 గంటలలోనే 15-30 సం॥ చిన్నవారగుదురు. ఆశ్చర్యమును కలిగించును దేహదార్ఢ్యము, శక్తి ఏర్పడును. నిస్సత్తువ, నీరసము, జ్ఞాపకశక్తి తగ్గుట, నరముల పటుత్వము తగ్గుట, చెడు రక్తము నిద్రపట్టకపోవుట, చిరాకు, మానసిక శారీరక బలహీనత మున్నగువాటివలన మీరు బాధపడు చుండిన మీకు క్రొత్త ఆశ వున్నది. ప్రసిద్ధిగాంచిన ఈ మందు మీకు యౌవనపటుత్వమును శక్తిని చేకూర్చును. దీని అద్భుత ప్రభావమును స్విట్జర్లండులో మొక్కలపైనను, చెట్లపైనను వాడిచూచిరి. వాడిన ఆకులుకూడా మళ్లీ మామూలు సహజమైన రంగుకు వచ్చినవి. ఇది నరముల పటుత్వము చేకూర్చును. వారములో 5-10 పౌనులు తూనిక హెచ్చును. నెరసిన వెంట్రుకలు శాశ్వతముగా నల్లబడును. వృద్ధులకు సహజమైన క్రొత్త దంతములు వచ్చును. చర్మమునకు కోమలత్వము ఏర్పడును. ముఖలావణ్యము అవయవ సౌష్టవము నూటికి నూరురెట్లు అధికమగును. యౌవనములో నున్నప్పుడుండు ముఖవర్చస్సు, లేతప్రాయపు కోమలత్వము మృదుత్వము ఏర్పడును. వెంటనే "గోల్డన్ పిల్సు" సేవింప మొదలిడుడు. దానిగుణము మీకే తెలియును. మందు సేవించుటకు ముందు మీతూనిక తెలిసికొనుడు. అద్దములో శరీరకాంతిని చూచుకొనుడు. వారము దినములైన తర్వాత మళ్లీ అద్దములో చూచుకొని "వైరాగిచిట్కా" ప్రభావముగమనింపుడు.

"దిగంబరము" ఖాసుగా వాడుకలోనికి తీసుకొని వచ్చుటకుగాను కొంతకాలము వరకు సీసా ఖరీదు రు. 3/- దీని అసలు ఖరీదు సీసా రు. 15/- కొన్నాళ్లయినతర్వాత అసలు ఖరీదు వార్జి చేయబడును. ఇట్టి అద్భుతములకు కీవితములో బహుకొద్ది అవకాశములే వచ్చుచుండును. నేడే ఆర్డరుచేయుడు. లేపటికి ఆలస్యము కావచ్చును.

హెచ్చరిక:—మా అద్భుత పరిశోధనలో ప్రభావములేదని ఋజువుచేయు శాస్త్రజ్ఞునకు వైద్యునకు, లేక శోధనకు రు. 5000 రొక్కము బహుమతి యొసంగబడును. క్యాట్లాగిసాం. అభియం; అన్ని ఋతువులలోను, అన్ని [illegible]వులలోను, స్త్రీపురుషులు, పిన్నలు పెద్దలు అందరూ వాడవచ్చును. 60 మాత్రలు రు. 5/

డా. ఎ. సాంబమూర్తి, చికాకోలు.

## నమ్మకమైన నగల వర్తకులు

## గుండాల పేరారెడ్డి

చిన్న బజారు - నెల్లూరు.

నమ్మకమగు బంగారు, వెండి
నగల వర్తకులు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడియున్నవి. లేనివి ఆర్డరుయిస్తే వెంటనేచేసి యివ్వబడును

స్థాపితము 1920
కుష్టు. నుఖ. బొల్లి. మొదలగు
దీర్ఘవ్యాధులకు ప్రథమ
చికిత్సాలయము
హెడ్డాఫీసు
రెడ్డి అండ్ కో
గొల్లపురము. తూర్పుగోదావరిజిల్లా
బ్రాంచీలు:
వెల్లూరు ఆర్. యస్. పోష్టు. గాంధీనగరము బెజవాడ
33. గోవిందప్ప నాయక వీధి ...... మద్రాసు

వైద్య విద్వాన్
డాక్టరు. జె. రామయ్యశాస్త్రిగారి
లివర్ అండ్ స్ప్లీన్ స్పెసిఫిక్
బిడ్డల లివర్ స్ప్లీన్ వ్యాధులను
గ్యారంటీగా నివారించును
వలముండు కు 4-0-0 మాత్రమే
డాక్టరు,
జె. రామయ్య అండ్ సన్స్
గోంగారాజావారివీధి, నెల్లూరు.

## డాక్టర్ సి. ఎ. కె. చార్యు



పల్లు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.

ఆంధ్రదేశమందు వాడిని పరీక్షించి, సాధ్యాసాధ్యముల నిర్ణయించుటయందు అగ్రగణ్యులు, దీర్ఘవ్యాధి చికిత్సయందు నిపుణులు.

కన్సల్టేషన్ ఫీజు రు 1-0-0
టవున్లో ఇంటికివచ్చుటకు 2-0-0

గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.

## ఉచితము.

మీరు గనోరియా (సెగ లేక చవ్వు కాక) అను వ్యాధి నుండి బాగుపడవలచిన వారే వ్రాయబడిన:

"సెగ రోగము"

అను పుస్తకమును చదువుడు. పోష్టు ఖర్చులకై 0-0-9 పోష్టు బిళ్లను పంపినచో తక్షణమే సుందరమగు పుస్తకము ఉచితముగా పంపెదము.

గనోరియా లేబరేటరీ,
నెల్లూరు.

## చిదంబరంలో విద్యార్థులపై లాఠీచార్జీ

### ఇండియా రక్షణచట్ట ప్రయోగం.

డిసెంబరు 13 వ తేదీన అన్నామలై విశ్వవిద్యాలయం విద్యార్థులను చిదంబరం విశ్వవిద్యాలయం కాలేజీ హాస్టలునుండి రహదారి బంగళాకు రప్పించి, జిల్లాకలెక్టరు మన్నార్గారు ఇండియా రక్షణచట్టంక్రింద అరెస్టు చేయించి, 5 గురిని వెల్లూరు సెంట్రలు జైలుకు పంపించి వేశారు; త్రివ్యం అనే 15 ఏండ్ల విద్యార్థి చెన్నపట్నంలో వాళ్లయింట్లో నిర్బంధంలో వుంచబడి యున్నాడు.

ఈవిద్యార్థులను రహదారి బంగాళాకు తీసుకపోయినప్పుడు కాలేజీ విద్యార్థులంతా అక్కడ గుమిగూడి, అరెస్టుగానున్న విద్యార్థులను అక్కడికి పిలుచుకుని వచ్చిన హాస్టలు వార్డెన్లను బయటికి రమ్మని పిల్చారట.

పైగా కేకలుకూడా వేశారట. అల్లరిజాస్తి అయితే కంట్రోలుచేయలేక, లాఠీచార్జీ నెమ్మదిగా చేయబడిందని ప్రభుత్వం ప్రకటిస్తున్నది.

ఈ 'నెమ్మది'గా చేయబడ్డ లాఠీచార్జీ 400 మందిమీద- విద్యార్థులైతేనేమి, అక్కడికివచ్చిన ఇతర పౌరులైతేనేమి- చేయబడి 27 గురికి గాయములుతగిలి హాస్పత్రిలో చికిత్స పొందవలసి వచ్చింది.

ఒక పిల్లవానివిషయం ప్రమాదంగా వున్నదని వార్త.

పెద్దల ప్రకటన

ఇందువిషయమై చిదంబరంలోని 12 మంది పెద్దలు ఒక ప్రకటన గావించారు. లాఠీచార్జీ అన్యాయంగా జరిగెనని అభిప్రాయం వ్యాప్తమైయున్నదనీ, ఇందువిషయమై నిష్పాక్షికమైన విచారణ కమిటీ నొకదానిని ప్రభుత్వం ఏర్పాటు చేయవలసిందని వ్రాస్తున్నారు.

ఒక పెద్దమనుష్యుడుకూడ లాఠీచార్జీ అనవసరంగా చేయబడ్డదని చెబుతూ, విచారణకమిటీ ఏర్పాటుగావలెనని అన్నాడు.

అరెస్టయి వెల్లూరు సెంట్రలు జైలుకు పంపబడిన వారిపేర్లు.

మిస్. మీనాక్షి, శ్రీ వెంకటరమణి, గురుమూర్తి, శంకరనారాయణన్, కరీముద్దీన్ గార్లు.

### నిరసనసభలు

చెన్నపట్నంలో ఆంధ్రదేశంలో అనేకచోట్ల లాఠీచార్జీని నిరసిస్తూ సభలు జరిగినవి.

నెల్లూరుసభ వివరాలు

డిసెంబరు 17 తేది సాయంత్రం విద్యార్థుల ఊరేగింపు ఆయువతీర్వాత తిప్పరాజువారిసత్రం వద్ద బహిరంగసభ జరిగింది. శ్రీ సి. అనంతరామయ్యగారు అధ్యక్షులు.

డిసెంబరు 17 వ తేదీన నిరసనసూచకంగా విద్యార్థులు స్కూలుకు వెళ్లలేదు. ఆనాడు సాయంత్రం మళ్లీ పురమందిరంలో శ్రీ మండి జగన్నాథంగారి అధ్యక్షతన సభజరిగింది.

రెండుసభల్లోను చిదంబరంలో విద్యార్థులకు జరిగిన విషాద సంఘటనను గురించి సంఘపు విద్యార్థి ఉపన్యాసకులు విపులంగా ఉపన్యసించినారు.

సభానంతరం పురమందిరం వెలుపల స్ట్రైక్ విధానపుటోష్యు నిరసన సూచకంగా తగులబెట్టబడింది.




## —భక్త—

## మార్కండేయ

(తెలుగు)

బుకింగుకు యితరకేంద్రవారికి వ్రాయండి—

యస్. అహమ్మద్ ఖాన్,

సోల్ ప్రొప్రయిటరు.

న్యూటాకీ డిస్ట్రిబ్యూటర్సు,

నెల్లూరు.



# మీరాబాయినాటకం.

శ్రీ మూలస్థానేశ్వర స్వామివారి రథనిర్మాణవిధి సహాయార్థం.

**21-12-40** రాత్రి 9 గంటలకు శనివారం.

## నెల్లూరు పురమందిరమున

— నెల్లూరు ఫైనార్ట్సు సొసైటీవారు —

కవికోకిల దువ్వూరు రామిరెడ్డిగారు రచించిన 'మీరాబాయి' అను నాటకమును పంచరంగుల ఫోకసింగుతోటిన్ని, గొప్ప ఆర్కెస్ట్రాతోటిన్ని, మిస్ కుమారి, కె. జయం (మదరాసు) డ్యాన్సుతోటిన్ని ప్రదర్శింతురు—

| | |
|---|---|
| రాణా:— | యరగుడిపాటి వేంకటసుబ్రహ్మణ్యం, B.A.B.L. Advocate. |
| అక్బరు:— | రంగోద్ధారక నెల్లూరు నాగరాజరావు. |
| మురళీదాసు:— | నాట్యాచార్య వెంగళూరు రంగస్వామి, (విశ్వమోహిని తండ్రి) |
| మీరా:— | ఎ. ఆదిశేషయ్య. |





## డోంగ్రేగారి

బాలామృతము

బలహీనమైన బిడ్డలకు

పుష్టియున్ను, బలమున్ను

ఆరోగ్యము నిచ్చును.





## ఒడిబిడ్డ - ఎడబిడ్డ

"నాకు బిడ్డలు లేనందున మిగుల హీనకొరిదిని. లోధ్ర వాడకమును వాడిన పిమ్మట పుత్రపుత్రికారత్నముల బడసి యిరువురి శిశువులకు తండ్రి నైతిని."

అభిషేకంనాథం

రాబిన్‌సన్ రోడ్డు,

సింగపూరు.

గర్భాశయరోగముల[illegible]

సర్వోత్కృష్టమైన [illegible]

ప్రసాదించునది

"లోధ్ర"

అన్ని షాపులలోను దొరకును

నిర్మాతలు: కేసరికుటీరం - మద్రాసు.



50 సంగలుగా ప్రఖ్యాతి చెందిన

## మదనమంజరి

ధాతుక్షీణత మలబద్ధకము, స్వప్న స్ఖలనము, పిటికె ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును,వీర్యమును,అధిక పరిచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీ రు1.

మదనమంజరి ఫార్మసీ, చైనాబజారు మదరాసు

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.

కావలి : ఓరియంటల్ స్టోర్సు.



## శ్రీ కృష్ణభగవానుని సాక్షాత్కారమునందుటకు ఒకే మార్గము

ప్రత్యేక తగ్గింపు ధరలు

**2 పటములు చేరి రు. 3-0-0**

(పోస్టేజి ప్రత్యేకము)

(ఆర్డరుతో అడ్వాన్సు పంపుడు)

అడ్వాన్సు లేక పటములు పంపుటకు వీలుపడదు.

20" x 28" అతి శ్రేష్ఠమైన 12 రంగులలో దళసరి కాగితము మీద జర్మనీలో ముద్రించబడిన శ్రీ గీతారహస్య చిత్రములతో మీ గృహముల పావనము గావించుకొని, భక్తి పారవశ్యములతో భగవత్సాక్షాత్కారము నందుడు. వేలకొలది భక్తుల గృహముల నలంకరించి యున్నవి. నేడే మీ గృహమును గూడ నలంకరించుకొనుడు.

ఆర్డరు యిచ్చువారు అడ్రసు పూర్తిగాను జిల్లా పోస్టాఫీసు పేర్లు వర్లలు స్పష్టముగా తెలుపవలెను వలయువారు మెయిలు ఆర్డరులకు వ్రాయండి—

హెడ్ఆఫీసు: ఎం. జి. శ్రేష్ఠి, ప్రొప్రైటరు,

శ్రీమద్గీతాలయము, 230, దేవరాజమొదలివీధి, మదరాసు.




శ్రీ విరాట్ స్వరూపము



శ్రీ [illegible]తా స్వరూపము

# నిరాశ జెందిన రోగులకు హెచ్చరిక.

పరిణామశూలల, బోదకాలు, కడుపులో బల్ల, ధాతునష్టం, నపుంసకత్వం, మధుమేహం, మూత్ర మూలవ్యాధులు, సెగ, సవామేహకుష్టు, ఉబ్బస, క్షయ, హృద్రోగము వగైరా సమస్త కఠిన దీర్ఘ మొండి వ్యాధులనున్నూ, స్త్రీలకు గలుగు ఋతుదోషములు, కుసుమవ్యాధులు, హిస్టీరియా, మొద లగు స్త్రీల సమస్త వ్యాధులనున్నూ, బాగు చేయుచున్నారు. ఇంతియగాక-

ఆహార విహారాదుల విధులను గమనించని లోపములచే గలుగు నిక్కాక, శీఘ్రస్ఖలనము, నపుం సకత్వము, దుర్బలత్వమును పోగొట్టి, మంచిరక్తమును దేహపుష్టిని, తేజస్సును, నరములను బలమునకు లోగించి, సంభోగశక్తిని వృద్ధిజేసి, సంపూర్ణమైన జీవితానందమును బొందించుటను టానిక్ రాజములు కాయకల్పములుకూడా నీయుచున్నారు.

N. B ఆసేతు హిమాలయ పర్యంతము పర్యటన మొనరించి, మూలికా ధన్వ పరమహంస కియలచేత, అసంఖ్యాక రోగములను బాగుచేయుచూ, కొందరు పురప్రముఖులు కోర్కెపై నెల్లూరు పురమున బ్రాంచి నెలకొల్పియున్నారు.

ఋషీక్యూపతిక్ పండిత

డాక్టర్. పి. వి. యస్. రావు,

ఎం. డి (హోమ్.) ఎఫ్. ఆర్. సి. పి & ఎస్ (ఐ.ఎస్. డి.)

సంతపేట - ఆంజనేయ గుడివీధి, డో. 109 నెల్లూరు.

## సర్టిఫికెట్ల సారాంశములు

పరిణామశూలనాశనపోయింది-

నేను షుమారు ఆరువీండ్లుగా పరిణామశూలతో బాధపడుచుంటిని. అన్నమేగాక, పాలు ఫలరస ములుసహా జీర్ణముగాక వమనము అగుచుండెను. వివిధ వైద్యవిధానములు, వివిధ ఔషధసేవనయు నిష్ఫలమైనవి. డాక్టర్ పి. వి. యస్. రావుగారి చికిత్సతో షుమారు 40 దినములలో పూర్తిగా నివర్తించినది. ఇప్పుడు పూర్ణారోగ్యముతో నున్నాను. వీరిమందు నాకు సంజీవిని అయినది.

(సం) ఎం. చోడేశ్వరరావు,

శానిటరీ ఇన్‌స్పెక్టరు, నెల్లూరు మున్సిపాలిటి.

హిస్టీరియ సుగుణము-

నా భార్య చాలకాలమునుండి హిస్టీరియవల్ల బాధపడుచుండెను. డాక్టరు రావుగారి ఔషధములచే ప్రశంసనీయమైన సుగుణముగలిగి, బలము చేకూరినందుకు సంతసించుచున్నాను.

(సం) యం. చాయప్ప, ఎం. ఏ., ఎల్. టి.

గవర్నమెంటు ఆర్ట్సుకాలేజి, రాజమండ్రి.

అత్యద్భుత సుగుణములనిచ్చెడి మహౌషధ టానిక్ రాజము-

డాక్టరు రావుగారు నాకిచ్చిన ఔషధమును వారిసలహానను సరించి సేవించగా అత్యద్భుత సుగుణములనిచ్చెడి మహౌషధ టానిక్ రాజమని నేనువక్కాణించి చెప్పగలను. వారికి అన్నివిధ ముల జయముకలుగుగాక.

(సం) వి. విఠల్‌రావు,

బి. ఏ. బి. ఎల్. వకీలు, బెజవాడ.

---

ట్రేడ్ మార్కు



రిజిష్టరు 2480

కాకర్ల కామాక్షయ్యగారి

## పక్షవాత నివారిణి డిపో.

మా భువనేశ్వరి గుళికలు పక్షవాతం, రుద్ర వాతం, చమ్కు, తిమ్మెర్లు కుదిర్చి కోట్లకొలది జనులకు ఆపత్కాలములో ప్రాణదానమొసగి ప్రపంచ మంతటను ప్రసిద్ధి చెందినది. కాకర్ల కామాక్షయ్యగారి ఫోటోమార్కుగల ఔషధ ములు మాత్రమే వుపయోగించుడు.

యితరులు యిదేపేర్లు పెట్టుకొని మోసగించు చున్నారు గనుక ఫోటో ట్రేడ్‌మార్కు గమ నించిచూడుడు.


8 రోజులకు భువనేశ్వరి గుళికలు, తైలం, కంటిమందు రు 6—0—0

కాకర్ల వెంకటప్పయ్య, నేటివ్‌డాక్టరు, పక్షవాత స్పెషలిస్టు.

183 కాకర్లవారివీధి, నెల్లూరు.

---

**SALE! SALE! SALE! Reduced Sale Price Rs. 3-12-0**





జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44

పూర్వపుధర రు. 8. ఇప్పటిధర రు. 3-12-0. స్విడ్జర్‌లాండ్ దేశములో లివర్ సామానులతో చేయబడినది. ఒక్కనిమిషమైనను తేడా లేక కాలం సరిగాచూపును. ఇండియా అంతటను అనేకవేలు యీమాదిరి గడియారములు అమ్మి యుంటిమి. కాని యింతతక్కువ ధరలకు అమ్మి యుండలేదు. చేతియందు ధరించిన బంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రు 3-12-0. 3 సం॥ గ్యారంటీ.

వెస్టరన్ స్విస్ వాచ్ కంపెనీ, పోస్టుబాక్సు 68, మద్రాసు.

**Western Swiss Watch Co.,**

*Direct Importers* POST BOX No. 68 MADRAS.

---




సకలుమందులను చూచి మోసపోకుడు.

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి జెందిన దివ్యామృతము




# అమృతాంజనము


---




## తామరమందు

సకలవిధములైన చర్మ వ్యాధులను రెండేపూతలతో నిర్మూలము చేయును

---



# జపానులో — రహస్య సంఘాలు

జపాను దేశంలో పురాతన జమీందారీశాహీ, ఆధునిక పెట్టుబడి విధానం కలిసిపోవున్నవి. సంపూర్ణంగా దేశం పారిశ్రామికం కాలేదు.

"సామూరై" గొడవ.

జమీందారీశాహీ రోజుల్లో 'సామూరై' అనే సైన్యంబలగం దేశమంతటా వెలసింది. పారిశ్రామికంగా జపాను అభివృద్ధి పొందినపిదప అందులోనుండి చాలామంది పరిశ్రమల్లో చేరి కార్మికులైనారు. ఐనప్పటికీ ఇంకా చాలామంది మిగిలిపోయినారు. వీరంతా పూర్వాశ్రమ పద్ధతులను విడనాడలేదు

పూర్వం దేశంలోని జమీందార్లు పరస్పరం కొట్లాడుకునే టప్పుడు వీరికి కావలసినంత పనివుండేది. పారిశ్రామిక యుగం వచ్చిన తర్వాత దేశంలో కొట్లాటలు నిల్చిపోయినవి. అందువల్ల తమ జీవయాత్ర గడచేందుకు తమసిపాయి నౌకరీలు శాశ్వతంగా వుండేందుకు ఒకమార్గం కనిపెట్ట వలసివచ్చింది.

యితర దేశాలపైన దండయాత్రకు పోదామని వీరు నిశ్చయించుకున్నారు. ఆపాలనికి ప్రభుత్వాన్ని ఒప్పించారు. ఎవరైనా ప్రభుత్వాధికార్లు వీర్నిమాటవినకపోతే, వాళ్ళ తలకాయలు ఎగిరిపోయినవన్నమాటే.

వీరికి ఈహాత్య ప్రయత్నంలో రహస్య సంఘాలు తోడ్పావు.

## రహస్య సంఘాలు.

ఈరహస్య సంఘాలు గడ్డకట్టిన జపాను సామ్రాజ్యవాదుల సృష్టి. ఆసియా అంతా జపాను ఆధిపత్యాన్ని స్థాపించి, దాన్ని చిరస్థాయిగా నెలకొల్ప వలెనని వారి సంకల్పము

1874 లో కొరియా ద్వీపాన్ని జపాను క్రింపకు తీసుక రావడానికి ప్రయత్నంలో ఈరహస్య సంఘాలు కృషి ప్రారంభించినవి. సామ్రాజ్యవాద వికాస ప్రతిష్టాపనకై సముద్రాంతర ప్రదేశాల్లో జపాను ప్రభుత్వపు ఏజన్సీగా ఈసంఘాలు పని చేస్తూవుండేవి. 1894 సం॥లో జరిగిన ఒక చరిత్రాత్మక మైన సంఘటన ఈసంఘాలకృషికి ఎంతో చేయూత నిచ్చినది. క్రమంతో జపాను రాజీపడి మరునటి సంవత్సరం చైనామీదకు పోయిపడి లోటంగు ద్వీపకల్పాన్ని జయించుకున్నది. కాని జయించి ఒక సంవత్సరమైనా కాకముందే, రష్యా, ఫ్రాన్సు, జర్మనీలు అడ్డువచ్చి బలవంతం మీద తిరిగి ఆద్వీపకల్పాన్ని చైనాకే యిప్పించి వేసినవి.

దీనితో మంటలకాగా రగుల్కొన్నవి. ప్రాశ్చాత్య ప్రభుత్వాలపై విపరీతమైన విద్వేషపూరిత ప్రచారం రహస్య సంఘాలు గావించినవి.

## టోయామా నాయకత్వం.

ఈసంఘాల కన్నిటికీ మహానాయకుడు టోయామా. ఈయన నేతృత్వంక్రిందవుండే సంఘాల జాబితా ఒక్కమారు గమనించిచూడండి. నల్లకాలువసంఘం ముఖ్యమైన తల్లిసంస్థ - దీనిశాఖలు జేమ్మాసంఘం - జాతీయ పునాదిసంఘం - శక్తిమయూలోకసంఘం - ఇంకా నాలుగైదు సంఘాలున్నవి. పెద్దపెద్ద ఉద్యోగస్థులు వీటినిర్వహణకై ధనసహాయం చేస్తారు.

సైన్యం, నావికాదళం, రహస్య సంఘాలు- ఇవే జపానుయొక్క శాసనకర్తలు. ఈ రహస్య సంఘాల కార్యక్రమంలో ఎదటి పక్షంవారిని హత్యజేయడం ప్రధానమైన అంశం. జపాను రాజకీయ చరిత్ర రహస్య సంఘాల హత్యాకాండామయం అంటే. అందులో ఎంతమాత్రంఅతిశయోక్తిలేదు.

ఈసంఘాల ప్రచారంవల్లనే జపానులో సైన్యానికి, నావికా దళానికి అంత పలుకుబడి వచ్చింది. సామ్రాజ్య విస్తరణకు అవేగదా ముఖ్య సాధనాలు.

1895 వ సం॥ నుండీ జపానుయొక్క సైనిక నావిక మంత్రులు- సైన్యాధికార్లు, నావికాధికార్లు నియమించినవారే.

ఈసంఘాల హత్యాకాండకు ఎందరో మంత్రులు, రాజకీయ వేత్తలు గురైనారు.

## సూదైవచ్చి, దబ్బనమై తేలినవి.

ప్రభుత్వానికి చేదోడువాదోడుగా బయలుదేరిన సంఘాలు రానురాను ప్రభుత్వ మంత్రులను బెదిరించి, ప్రభుత్వానికే మరామేకై పోయినవి.

ఇంగ్లండులో మంత్రివర్గాల వెనకాల (Shadow Cabinets) మాజీమంత్రులతోవుండే ఒకవర్గంవారు ఉంటూవుంటారు.

ఆరీతిగా జపానుకు ఈరహస్య సంఘాలపెద్దలే Shadow Cabinets అనిచెప్పవచ్చు.

ఎంత పెద్దవాడైనా దేశంలో వీళ్లకోర్కెలను త్రోసిపుచ్చడానికి వలనుపడదు. వాడి కార్యకలాపం దేశక్షేమానికి విరుద్ధమని వీళ్లు విశ్వసిస్తే, వాడికి ప్రాణాంతకం తప్పదు.

ఆ హత్యకు శిక్షలేదు సరిగదా, మీదుమిక్కిలి దేశభక్తుల పొగడ్తలకు మన్ననలకు హంతకులు పాత్రులౌతారు.

జపాను రాజకీయ జీవనంలో మహోజ్జ్వల భాయిష్టమైనదీ ప్రమాదజనితమైనదీ ఈ రహస్య సంఘాల అధ్యాయమే.

---

# ఇంగ్లండులో రక్షణచట్టం క్రింద మొదటి కేసు.

దేశరక్షణచట్ట ప్రకారం "రేనాల్డ్సు న్యూస్" అనే వారపత్రికపై కేసు దాఖలుచేయబడినది. శత్రువులకుపయోగించే బ్రిటిషు సామ్రాజ్య రక్షణ కార్యక్రమాన్నంతా (పత్రికల్లో కొట్టివేసిన దానితో సహా) ప్రచురించినందుకట ఈకేసు. ఇదే పత్రికలపై మొట్టమొదటి రక్షణచట్ట ప్రయోగం. 60 పౌన్లుఅనగా 900 రూపాయలు జరిమానా విధించబడినది.

---

## నోటీసు.

Regd. Trade Mark: "నాగలి"




Telegraphic Address: "ల్యాండులార్డు"

యిందువల్ల సకలమయినవారికి తెలియజేయునది యేమనగా:—

నెల్లూరు స్టోన్‌హౌసుపేటలో జరుగుచున్నటువంటి "శ్రీ కామేశ్వరీ రైస్‌ఫ్యాక్టరి అండ్ కంపెని"లోనుండి శ్రీ వంకా లక్ష్మీనారాయణయ్య గారు తన భాగమును 30-11-40 తేదితో విముక్తి చేసుకొని 10-12-40 తేదిగల రిజిష్టరు పాలిభాగం హక్కువిడుదల ఖరారునామాను నాపేరటికి వ్రాయించి యిచ్చియున్నారు. కాబట్టి సదరు కంపెనితో యిదివరకు వ్యాపారం జరిపియుండువారుగాని, యికముందు వ్యాపారం జరుపదలచుకున్నవారుగాని నాతో నేరుగా కరెస్పాండు చేయువలసినదేగాని యితరంకాదు. యిందుకు భిన్నముగా ప్రవర్తించినవారికి మేము జవాబుదారులముకాము. యీవిషయం నలుగురికి తెలియుగలందులకై వెల్లడిచేయడమైనది.

శ్రీ కామేశ్వరి రైసుఫ్యాక్టరి అండ్ కంపెని,
సోల్ ప్రొప్రయిటరు,
అత్తివరపు వెంకటరామరెడ్డి.


ప్రతి మోతాదు- ఇంజక్షనువలె పనిచేయును

## ఎలిగర్ శాండల్

అన్ని సెగలకు గంటలలో పనిచేయును.

రెండు మోతాదులలో సగము గుణము. నాల్గుమోతాదులలో పూర్తి గుణము.
ఆరు మోతాదులలో శాశ్వత గుణము. పథ్యం లేదు! పిచ్చికారీ లేదు!
గనేరియా ఎంతకఠినమైనదైనను, ఎట్టిమొండిజాతిదైనను, ఎంతపాతదైనను, ఎంత భయంకరమైనదైనను గంటలలో పనిచేయును. క్రొత్తవాటిలోగలుగు చురుకు మంట నిముషములలోతగ్గును
గనేరియాను రూపుమాపి, ఇంద్రియమును గట్టిపరచి క్రొత్తరక్తమును పట్టించి
మిలమిలలాడు తేజస్సు, ఉల్లాసము కలిగించును.

ఒక్క మోతాదు గల పెట్టె 1-కి రు 0-13-0. వీ. పి. చార్జీలు ప్రత్యేకము

సోల్ డిస్ట్రిబ్యూటర్సు: **అణో అండు కో, బెజవాడ.**

నెల్లూరుజిల్లాకు ఏజంట్లు:— పి. సుబ్బారావు & సన్సు, నెల్లూరు.

స్టాకిస్టులు:— డి. సుబ్రమణ్యం, కావలి; వెంకటేశ్వర అండ్ కో, నెల్లూరు; M. S. రామా ఫార్మసీ, ఆత్మకూరు; ఆల్లూరుడ్రగ్ స్టోర్సు, ఆల్లూరు; షేకు మహబూబ్ హుస్సేన్, గూడూరు; యల్. గోకుల్ దాస్, వదురుపాడు; అప్పా అండ్ కో, మద్రాసు; బెజవాడ మెడికల్ స్టోర్సు, బెజవాడ; రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు; అబ్బాసియా మెడికల్ హాల్, కాకినాడ; ఏ. యస్. రావు అండ్ కో, బందరు; ది మెడికల్ హాల్, గుంటూరు; తెనాలి; రాజా పెద్ద సుబ్బారాయుడుగారు, నంద్యాల; తదితర ముఖ్యమైన మందులషాపులలో విక్రయం.

## నెల్లూరు బజారు ధరలు.

| | |
|---|---|
| సవరు 1 కి | 28_ 6_6 |
| వెండి తు 1 | 0_10_0 |

ధాన్యం

| | | |
|---|---|---|
| మొలగొలుకులు పాతవి పుట్టి 1_కి | | 90_0 _0 |
| కేసరివడ్లు | ,, | 64_0 _0 |
| ఈశ్వరకోరలు | ,, | 62_0 _0 |
| సజ్జలు | ,, | 85_ 0_0 |
| జొన్నలు | ,, | 80_ 0_0 |
| రాగులు | ,, | 75_ 0_0 |

బియ్యం రు. 1_కి శేర్లు 6¾


## శ్రీ శాంతా మెటల్ & రోల్డుగోల్డు నగలు.

మావద్ద వంకీవడ్డాణములు, చేతివంకీలు, గోహర్ జాక్ వైక్ రకాలు, గాజుల రకాలు, కాశీ కాయ పూసలు, నాగరములు, రోజాబిళ్లలు, జడకుప్పెలు, మట్టుకడియములు, గ్లాసుపట్టె కాపులు, ఉంగరములు, కాలరు పిన్నులు, బ్రోచీలు, ఇంకా వివిధములైన నగలు మీరు కోరిన ఫ్యాషనులో వెంటనే తయారుచేసి యివ్వబడును. ఒకతూరి ఆర్డరుయిచ్చి నట్లయితే మీకే తెలియగలదు. కాంతిలో బంగారుకు యే మాత్రం తీసిపోదు. నల్లగా పోనేపోవు. గ్యారంటీ యివ్వబడును. పెద్ద నగలు ఆర్డర్లు న్నమీద చేయబడును - వివరములకు_

శ్రీ శాంతా మెటల్ వర్క్సు,
Prop. నాగపట్ల ము నెయ్యాచారి & సన్స్.
జమ్మలమడుగు - కడపజిల్లా.



## మీకు లాభం!

(1) క్రవ్యాధి తు॥ సీసా (సకల పైత్యములకు)
(2) తలనొప్పులకు ఆయిల్ 1 సీసా
(3) జ్వరహారిమాత్రలు సకల జ్వరములకు 25 మా. సీసా
(4) శీతాంశురసము, 25 మా. సీసా చలిజ్వరములకు
(5) ఆనందభైరవి 1/2 తు. సీసా 1 తలనొప్పులకు
(6) కాస గజకేసరి, 6 పొట్లాలు సకల దగ్గులకు
(7) పచ్చకర్పూరపు కాటుక సీసా 1 కంటివ్యాధులకు
(8) ప్రశస్త కస్తూరిమాత్రలు, చిన్న బిడ్డలకు. 300 మా॥ సీసా 1
(9) సుఖవిరోచనమాత్రలు 25 మా॥ సీసా
(10) గజ్జితయిలం, చర్మవ్యాధులకు సీసా

పై మందులు మొత్తముకలిపి పోస్టుఖర్చులతోకూడా, రు 2/- లకు సప్లయి చేయగలము.

యస్. వి. శాస్త్రి అండుకో.,
ముప్పవరం, పెరిదేపిపోస్టు, (వయా) ఒంగోలు.



WELCOME BEEDIES
500 500
K.M. DEVARAJULU GRAMANI
BEEDI FACTORY, NELLORE

ఒకసారి "వెల్‌కమ్" బీడీ త్రాగిచూచిన జానిసువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు—




## విడుదలకు ఇప్పుడు సిద్ధంగా ఉన్నది!




ఆంధ్రదేశానికి డిస్ట్రిబ్యూటర్లు:
న్యూ టాకీ డిస్ట్రిబ్యూటర్సు,
నెల్లూరు.

ఇదితర వివరాలకు—
ఆర్. ఎస్. పి. పిక్చర్స్.
9, లేడి దేశికాచారిరోడ్డు
మైలాపూరు, మద్రాసు,

మా తరువాత చిత్రము:
బభ్రువాహన (తెలుగు)
డైరెక్షన్ : ఆర్. ఎస్. ప్రకాశ్.




ఈ టాకీ గీతములను 'ఓడియన్' రికార్డులలో వినుడు

వివరములకు: ఫేమస్ ఫిలిమ్సు సర్క్యూట్, నెల్లూరు.


## భారతీదేవి రంగాగారి సంచార కార్యక్రమం

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘాధ్యక్షులు శ్రీ భారతీదేవిరంగాగారి సంచార కార్యక్రమం—

డిసంబరు 21 తేది రాత్రి నిడుబ్రోలునుండి రైలుదేరును.

22 ఉదయం వెంకటగిరి తాలూకా రైతుసభాధ్యక్షత, చేనేత పారిశ్రామిక సభాధ్యక్షత.

### 23 నుండి 27 వరకు

### చిత్తూరు జిల్లా

| | |
|---|---|
| 23 సాయంకాలము | పాకాల |
| 24 ఉదయం | చింతపర్తి |
| 24 సాయంకాలము | మదనపల్లి (జిల్లా రైతుమహాసభ) |
| 25 ఉదయము | చంబకూరు |
| 25 సాయంత్రం | టి. చదువు |
| 26 ఉదయం | పి. జి. పల్లి |
| 26 సాయంత్రం | కుప్పము |
| 27 సాయంకాలం | తిరుత్తని |

## కృష్ణజిల్లాబోర్డు రద్దా?

జాగ్రత్తైనంది ఏ నిర్మాణమైన కార్యకలాపాన్ని సాగించలేదు గావట్టి బోర్డును చెంపను రద్దు చేయరాదో తెలుపుమని జిల్లాబోర్డు గడుపిస్తా ప్రభుత్వంవారు వారికి నోటీసిచ్చారట.

## వెంకటగిరి తాలూకా చేనేత పరిశ్రామికుల మహాసభ.

### వెంకటగిరిలో 22-12-40 తేది.

చేనేతపరిశ్రమ నానాటికి క్షీణించి పోతున్నది. ఇకనైనా చేనేత పరిశ్రామికులందరు మేల్కాని, తమ కష్టాలను నివారించుకొనుటకై బ్రహ్మాండమైన ఆందోళనను లేవదీయాలి. ప్రభుత్వానికి రాయబారముకూడా పంపాలి. కనుక హైస్కూలు విద్యార్థి నాటకశాలలో ఆదివారము సాయంత్రము శ్రీమతి భారతీదేవిరంగాగారి అధ్యక్షతక్రింద జరుగుతుంది. పుదూరి చెంగయ్యగారు ప్రారంభకులు. వేలకొలదిగా చేనేత పనివారు రావలయునని ప్రార్థన.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు.

వాహిని పత్రిక ఎప్పుడు వస్తుంది?

5-1-1941

## చిత్తూరుజిల్లా రైతుసభ

### 24 తేది మదనపల్లెలో.

శ్రీ భారతీదేవిరంగాగారి అధ్యక్షత క్రింద జరుగనున్న మహాసభకు తీవ్రప్రయత్నాలు జరుగుచున్నవి. హనుమంతు, నరసింహారెడ్డి, వెంకటరమణ, నారప్ప, రామయ్య, వలమన్న గారలు జిల్లాఅంతటా పర్యటనంచేసి సంఘాలు స్థాపించినారు. సభాఏర్పాట్లు చురుకుగా జరుగుచున్నవి.

—వెంకటరమణ.

## రాపూరు తాలూకా వార్తలు.

### లంచాలు.

ఈశబ్దం తాలూకాఆఫీసుఎదుట వినబడ్డదంటే, ఎవరా ఏమిటా అనుకొనేలోపల ఆమాట ఎట్లా అదృశ్యం అయిందో కనుపడడంలేదు. వాటి వివరాలు కనుపడితే పంపుదుమనేంటి.

### చీకోలు చెరువుకట్ట.

పిల్లంచెరువుకట్ట తెగింది. ఎస్టిమేటు అంతా అయింది. సబ్ కలెక్టరువారు త్వరగా అనుగ్రహిస్తే అయిపోతుంది. అదే ఆ గ్రామస్థులు కోరిక.

### ముసలి పెండ్లి.

మాదాయిపాలెం చిలకంపిల్ల రాఘవరెడ్డి అనే 70 ఏండ్ల ముసలివాడికి 14 సంవత్సరములు నిండిన ఒక పిల్లనిచ్చి తే 13 ది రాత్రి పదుకొండుగంట పెండ్లి జరిగింది.

ధనం ఎంతపనైనా చేయిస్తున్నా పుణ్యం కొట్టుకుంది.

### రాపూరు R. I.

సమగ్రంగా విచారించి తర్వాత వ్రాస్తానులేండి! —రెడ్డి.

## వేదం వేంకటరాయశాస్త్రిగారి వర్ధంతి.

ప్రోగ్రెసివ్ యూనియన్ వారి ఆధ్వర్యాన 22 తేది సాయంత్రం పై వర్ధంత్యుత్సవమున్నూ, శ్రీ గురుపాటి వినాదిరెడ్డిగారి సన్మానమున్నూ జరుగును.

సభాధ్యక్షులు శ్రీ దువ్వూరు రామిరెడ్డిగారు, ఉపన్యాసకులు వేటూరు ప్రభాకరశాస్త్రులవారు.

పండితకవి స్మరణకు, రెడ్డిగారి సన్మానానికి ఎల్లరూ ఆహ్వానితులు.